క్లుప్తంగా

బీజేపీ గెలుపునకు పాటుపడాలి

బచ్చన్నపేట: బీజేపీ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హరిగౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండలంలోని నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీని నిర్వహించి చౌటుప్పల్‌లోని జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమావేశానికి తరలివెళ్లారు.

'కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి'

నర్మెట: ఎన్నికల వాగ్దానాలను తుంగలోతొక్కి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఎంపీపీ తేజావత్ గోవర్దన్, జెడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, జెడ్పీ కోఆప్షన్ ఎండీ గౌస్, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్ అన్నారు. మండలంలోని ఆయాగ్రామాల్లో సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించిన వారు కాంగ్రెస్ వైఖరిని దుయ్యబట్టారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేషం కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచారంలో గ్రామశాఖల అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నదానం

జనగామ: పట్టణానికి చెందిన బాల్నె ఆంజనేయులు పుట్టిన రోజు పురస్కరించుకుని రాజరాజేశ్వరి అనాథ వృద్ధాశ్రమంలో అమ్మ ఫౌండేషన్ సౌజన్యంతో సోమవారం అన్నదానం నిర్వహించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు ఆయనను అభినందించారు. కుటుంబ సభ్యులు అంజలి మనోజ్ కుమార్, మదీప్, మనస్వి, ఫౌండేషన్ టీం సభ్యులు బింగి నరసింహులు, జయ, బాలశివుడు పాల్గొన్నారు.

ఆలయానికి మిశ్రమ వెండి వింజామరల అందజేత



చిల్పూరు: బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయానికి సోమవారం రూ. 16 వేల విలువైన మిశ్రమ వెండి వింజామరలను హనుమకొండ వడ్డేపల్లికి చెందిన నాగుబండి సత్యనారాయణరావు–ప్రమీలరాణి దంపతులు ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో అర్చకులకు అందజేశారు. ఉదయం అర్చకులు రవీందర్ శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు వేద మంత్రాల నడుమ స్వామి వారి ఎదుట వివింజామరణతో ప్రత్యేక పూజలు చేశారు.

కాంగ్రెస్‌లో చేరిక

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని శివునిపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ లకావత్ సునీత– శ్రీను దంపతులు కాంగ్రెస్ జిల్లా నాయకుడు బూర్ల శంకర్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమక్షంలో సోమవారం హనుమకొండలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులవుతూ కడియం శ్రీహరి నాయకత్వాన్ని బలపరుస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఎంపీటీసీలు బూర్ల లతాశంకర్, గుర్రం రాజు,మునిగెల రాజు, పీఏసీఎస్ డైరెక్టర్ తోట సత్యం, నర్సింహులు, నర్సయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం

రఘునాథపల్లి: మండలంలోని కోడూర్‌లో ఆదివారం పిడుగుపాటుకు మృతిచెందిన యువ రైతు దాసరి అజయ్ కుటుంబాన్ని వర్షన్ స్వచ్ఛదసేవా సంస్థ నిర్వాహకులు పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. మృతి సమాచారం తెలుసుకున్న సంస్థ నిర్వాహకులు కత్తుల లక్ష్మీరవీందర్ సోమవారం కోడూరు గ్రామానికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి మృతుడి తల్లి రేణుకకు రూ.5 వేల సాయం అందజేశారు.

జీబీ తండాలో..

స్టేషన్‌ఘన్‌పూర్: తాటికొండ గ్రామ పంచాయతీ పరిధిలోని జీబీ తండాలో అనారోగ్యంతో భూక్య మంక్యమ్మ మృతి చెందింది. కాగా వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శిం ప్రగాఢ సంతాపాన్ని తెలిపి రూ.5వేల సాయం అందజేశారు. మాజీ ఉపసర్పంచ్ మారపాక రాములు, నాయకులు తాటికొండ సంపత్, దూమయ్య, అనీల్, రమేష్ ఉన్నారు.

మోదీ సారథ్యంలోనే దేశాభివృద్ధి

కొడకండ్ల: సుస్థిర అవినీతి రహిత సమర్ధ పాలనతో దేశాన్ని అభివృద్ధి పథంలో ప్రధాని నరేంద్రమోదీ పయనింపజేశాడని బీజేపీ జిల్లా కార్యదర్శి మోడపల్లి సోమన్న అన్నారు. సోమవారం మండలకేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దడమే మోదీ ధ్యేయమని, పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్‌కు అండగా నిలిచి గెలిపించి మోదీకి బాసటగా నిలువాలని కోరారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి సాయిదుర్గ, మహేష్, ఉమేష్, హరిబాబు, రామకృష్ణ, విశ్వాస్ ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రఘునాథపల్లి: కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం, అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా సోమవారం ఆయన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితో కలిసి మండలంలోని కంచనపల్లి, ఖిలాషాపూర్, రఘునాథపల్లి ప్రధాన కూడళ్లలో నిర్వహించిన కార్నర్ సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్‌లో రోజుకో అవినీతి కుంభకోణాలు బయటకు రావడం.. సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా పార్టీలోకి ఆహ్వానించడంతో అభివృద్ధి కోసం పార్టీ వీడానన్నారు. ఎంపీగా కావ్య గెలిచిన వెంటనే తన మార్కు చూపిస్తానన్నారు. మొదటి నుంచి కాంగ్రెస్ జెండా మోసిన వారికి మొదటి ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. బీజేపీ చేసింది ఏమీ లేదని, రాహుల్ ప్రధాని కావడమే ప్రజల లక్ష్యమన్నారు. తనను ఆదరించిన మాదిరిగా తన కూతురు కావ్యను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, ఎంపీపీ మేకల వరలక్ష్మి, జెడ్పీటీసీ బొల్లం అజయ్, మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మారుజోడు రాంబాబు, గాదె రమేష్, గంగిడి నర్సింహారెడ్డి, గాదె మహేందర్‌రెడ్డి, లింగాజీ, చీమలపాటి రవీందర్, పేర్ని ఉషారవి, పోరెడ్డి లక్ష్మి, అల్లిబిల్లి కృష్ణ, ముప్పిడి శ్రీదర్, కేమిడి రాజు, లోనె రవి, రంగోజు ఈశ్వరయ్య, ఎండీ ఇబ్రహీంపాషా, కడారి చిన్ననాగేస్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

కావ్యను గెలిపించాలి

పాలకుర్తి టౌన్: కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని ఎల్లరాయని తొర్రూరు, వల్మిడి, లక్ష్మీనారాయణపురం, విస్నూరు గ్రామాల్లో సమావేశాలు నిర్వహించగా ఆమె పాల్గొని మాట్లాడారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కార్యదర్శి గిరగాని కుమారస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు జలగం కుమార్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్, మండల ఇన్‌చార్జ్ తిరుపతి రెడ్డి, బొబ్బాల రమణారెడ్డి, అనుముల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు పార్టీల నుంచి నాయకులు కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

చిల్పూరు: కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని కాంగ్రెస్ నాయకుడు పోలేపల్లి రంజిత్‌రెడ్డి అన్నారు. మండలంలోని మల్కాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎడవెల్లి మల్లారెడ్డి, కొంగరి రవి, జయపాల్‌రెడ్డి, యశ్వంత రెడ్డి, తండ చిరంజీవి, పుల్యాల నారాయణరెడ్డి, మోహన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

'చామల'ను భారీ మెజార్టీతో గెలిపించాలి



బచ్చన్నపేట: పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రశాంత్‌రెడ్డి



జనగామ: ప్రచారం చేస్తున్న నాయకులు



3వ వార్డులో..

బచ్చన్నపేట: కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తనయుడు, యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి కోరారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన పలువురు నాయకులు పార్టీలో చేరగా వారికి కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నాయకులు జిల్లా సందీప్, గుర్రపు బాల్‌రాజు, వేముల భద్రయ్య, కొండ హరికృష్ణ, చిలుముల విజయ భాస్కర్, దేవరకొండ మల్లేష్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, కౌన్సిలర్ మల్లవరం అరవింద్‌రెడ్డి, నాయకులు మేకల రాజు, నల్లగోని బాలకిషన్‌గౌడ్, మహాత్మా చారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చామల గెలుపు కోసం విస్తృత ప్రచారం

కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ నాయకులు సోమవారం విస్తృత ప్రచారం చేశారు. గ్రామాలలో ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలపై వివరించారు. అలాగే మండలంలోని ఆలింపూర్ గ్రామంలో హనుమాన్ ఆలయంలో ఎంపీటీసీ ఎండి. మసూద్ ప్రత్యేక పూజలను నిర్వహించారు.

తరిగొప్పుల: భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, తనయుడు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి సోమవారం మండలంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంతో పాటు అంకుషాపూర్, బంజర్‌పల్లి, కొత్తతండా, మాన్సింగ్‌తండా, జాలుబాయ్‌తండాలో గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు.

మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి, జిల్లా నాయకులు బనుక శివరాజ్ యాదవ్, లక్ష్మీనారాయణ, బ్యాంగి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చామలకు జనగామ నుంచి భారీ మెజార్టీ

జనగామ: భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి జనగామ నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ రాబోతుందని మాజీ మున్సిపల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఎర్రమల్ల సుధాకర్, వేమెళ్ల సత్యనారాయణ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించిన తర్వాత వారు మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కంచె రాములు, తదితరులు పాన్నారు.

చామల విజయం ఖాయం

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయం ఖాయమని టీపీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు సోమవరాం పట్టణంలోని 3వ వార్డు జీఎంఆర్ కాలనీలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఆయన వెంట జిల్లా నాయకుడు మోర్తాల ప్రభాకర్, వార్డు అధ్యక్షుడు మచ్చ ప్రవీణ్, ఉపాధ్యక్షుడు నితిన్, గొరోజు దేవేందర్, గొలుసుల భాస్కర్, తూడి ప్రభాకర్, వంగాల అంజనారెడ్డి, సత్యనారాయణ, రమేశ్‌తోపాటు పాల్గొన్నారు.

న్యాయం చేయండి

● అంబేడ్కర్ విగ్రహానికి ప్రేమ జంట వినతి



జనగామ: ప్రేమ వివాహం చేసుకుని రక్షణ కల్పించాలని పోలీసులను ఆశ్రయిస్తే.. తమ పట్ల కర్కశంగా వ్యవహరించిన పాలకుర్తి పోలీసులపై చర్య తీసుకుని న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తా అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన తెలిపారు. బాధిత ప్రేమికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పాలకుర్తి మండలం గూడూరుకు చెందిన గుండమల్ల అఖిల్, మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం ఫతేపూర్‌కు చెందిన కీర్తి గత కొంతకాలంగా ప్రేమించుకున్నారు. గత నెల29వ తేదీన చిల్పూరు గుట్టపై వివాహం చేసుకుని, అదే రోజు రక్షణ కోసం పాలకుర్తి పీఎస్‌కు వెళ్లారు. మేజర్ అయిన తమకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు, తమ పట్ల దౌర్జన్యంగా ప్రవర్తించి, భార్య మెడలో నుంచి తాళి, మట్టెలు బలవంతంగా తనతో తీయించారని అఖిల్ వాపోయాడు. రాత్రి 11.30 గంటల వరకు పోలీస్‌స్టేషన్‌లోనే ఉంచి బయటకు పంపించారని, ఇందుకు బాధ్యులైన ఎస్సైని సస్పెండ్ చేసి న్యాయం జరిగే వరకు తమ న్యాయ పోరాటం ఆగదని తేల్చి చెప్పారు.

అనుచిత వ్యాఖ్యలు సరికాదు



జఫర్‌గఢ్: కాంగ్రెస్ నాయకుడు అద్దంకి దయాకర్ బీజేపీ నేతలపై అనుచిత వ్యాఖ్యలు మానుకోకపోతే సహించేది లేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదాసు వెంకటేష్ హెచ్చరించారు. మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాపై అద్దంకి నోటికి ఏది వస్తే అది మాట్లాడడం దారుణమన్నారు. ముచ్చటగా మూడో సారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్‌గౌడ్, పార్టీ జిల్లా నాయకులు ఎండీ వలీపాష, బుర్ర తిరుపతిగౌడ్, జయశంకర్, మదన్‌మోహన్, గడ్డం రాజు, శ్రీనివాస్, కాల్వ రవి, గాదెపాక చిరంజీవి, మారపల్లి రవి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గాదెపాక అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

పేద ఆర్యవైశ్య కుటుంబాలకు సాయం



కుట్టుమిషన్లు అందజేస్తున్న ప్రతినిధులు

జనగామ: ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ జన్మదినం పురస్కరించుకుని ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బిజ్జాల నవీన్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో పట్టణంలోని ధర్మకంచకు చెందిన పబ్బ భాగ్యలక్ష్మికి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పోకల లింగయ్య, వాసవీ కన్యకా పరమేశ్వరి సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పజ్జూరి గోపయ్య చేతులమీదుగా కుట్టుమిషన్ అందించారు. అలాగే కందుకూరి స్వరూప కుమార్తె శ్రావణి బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువునకు రూ.20వేల సాయం అందజేశారు. మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిచంద్ర గుప్తా, ఐవీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శర్విరాల ఉపేందర్, రాపాక విజయ్, రామిని శివుడు, తాడూరి సంతోష్ రాజ్, నాళ్ల మధు, గందె వేణు, లగిశెట్టి కిషోర్ గోడిషాల శివరామకృష్ణ, దారం సత్యనారాయణ, మర్యాల లక్ష్మీప్రసన్న, పోతుగంటి పద్మ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ పూర్వవైభవానికి పాటుపడదాం

దేవరుప్పుల: ప్రజాపాలన ప్రభుత్వానికి మద్దతుగా వచ్చే అన్ని పార్టీల శ్రేణులను స్వాగతిస్తూ సమన్వయంతో ప్రధానిగా రాహుల్‌గాంధీ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం కోసం పాటుపడదామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం తొర్రూరులో కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆమె సమక్షంలో గొల్లపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, రిటైర్డ్ టీచర్ ఆకవరం నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ తీగల సోమయ్య, బట్ట అంజయ్య, పల్ల శేఖర్‌రెడ్డి(ముస్తాఫాడ్) తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, మండల ఇన్‌చార్జ్ కాకిరాల హరిప్రసాద్‌రావు, మండల నాయకులు రెడ్డిరాజుల రమేష్, ఓడపల్లి రవీందర్, మొలుగూరి రమేష్,తీగల వెంకన్న, బోనగిరి యాకస్వామి పాల్గొన్నారు.

పెట్రోల్ బంకులో స్ప్రింక్లర్లు



ఫిల్లింగ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన స్ప్రింక్లర్లు

జనగామ: రికార్డు స్థాయిలో నమోదవుతున్న ఉష్ణోగ్రతలకు తోడు వడగాల్పులతో హీటెక్కుతున్న వాతావరణం చల్లబర్చేందుకు పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పెట్రోల్ బంకు మేనేజర్ రవి స్ప్రింక్లర్లు ఏర్పాటు చేశారు. బంకు చుట్టూ స్ప్రింక్లర్లు ఏర్పాటు చేయడంతో... నిరంతరాయంగా కురిసే జల్లులతో బంకు ఏరియాలో చల్లని వాతావరణం ఏర్పడింది. కష్టమర్ల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని ఖర్చుకు సైతం వెనకాడకుండా వీటిని ఏర్పాటు చేసినట్లు రవి తెలిపారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో సైతం వేడి గాల్పులను తట్టుకునేలా స్ప్రింక్లర్లను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

జఫర్‌గఢ్ : పొలం వద్దకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు ధంసా చెరువులో పడి మృతి చెందిన సంఘటన మండలంలోని సాగరంలో సోమవారం జరిగింది. ఎస్సై రవియాదవ్ కథనం ప్రకారం.. సాగరం గ్రామానికి చెందిన పిడుగు రవి (48) ఆదివారం వ్యవసాయ బావి వద్దకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయటికి వెళ్లాడు. రాత్రి అయిన ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు వ్యవసాయ బావి వద్ద, చుట్టూ పక్కల వెతికినా ఆచూకీ లేదు. సోమవారం మధ్యాహ్నం ధంసా చెరువులో రవి మృతదేహం కనిపించింది. దీంతో ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడని బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రజ్వల్ రేవణ్ణకు కఠిన శిక్ష విధించాలి



నిరసన తెలుపుతున్న మహిళా కాంగ్రెస్ నాయకులు

జనగామ: కర్ణాటక రాష్ట్రంలో చిన్న పిల్లల నుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకు అత్యాచారాలు చేసి, వీడియోలతో బ్లాక్ మెయిల్ చేస్తున్న జేడీఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి హెచ్‌డీ రేవణ్ణ కుమారుడు ప్రజ్వల్ రేవణ్ణను కఠినంగా శిక్షించాలని కోరుతూ జిల్లా కేంద్రంలో సోమవారం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో కళ్యాణి, జక్కుల అనిత, మున్నీ భేగం, సుజాత, నవనీత, ఉమామహేశ్వరి, తాటి సునీత, సమీనా తదితరులు పాల్గొన్నారు.

పదకొండైనా తాళం తీయరు?

● రిజిస్ట్రేషన్ అర్జీదారుల పడిగాపులు



తాళం వేసి ఉన్న తహసీల్దార్ కార్యాలయం

బచ్చన్నపేట : ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి రోజు ఉదయం 10 గంటల వరకు తాళం తీసి శుభ్రం చేసి, తాగునీటి సౌకర్యం కల్పించాలనే నిబంధనలు ఉన్నా వాటిని మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మాత్రం పాటించడం లేదు. సోమవారం ఉదయం 11:15 గంటలు దాటినా తహసీల్దార్ ఆఫీస్ తాళం తీయకపోవడంతో రిజిస్ట్రేషన్‌ల కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు పడిగాపులుకాచారు. భూములు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు స్లాట్ బుక్ చేసుకున్న ఇరు పార్టీలు కార్యాలయానికి రాగా తాళం తీయలేదు. కనీసం కార్యాలయంలో అటెండర్ కూడా విధులకు హాజరు కాలేదు. కార్యాలయంలో నిర్లక్ష్యంగా విధులను నిర్వర్తిస్తున్న పలువురు అధికారులపై ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు. ఈ విషయమై తహసీల్దార్‌ను వివరణ కోరగా తాను కమిషనర్ కార్యాలయంలో ఎన్నికల సామగ్రి తీసుకోవడానికి వెళ్లానని, నాయబ్ తహసీల్దార్ పోస్టల్ బ్యాలెట్‌లను తీసుకోవడానికి జనగామ ఆర్డీఓ కార్యాలయం వెళ్లారన్నారు. ఎన్నికల విధుల్లో నాయబ్ తహసీల్దార్ మాత్రమే రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని, కింది స్థాయి సిబ్బంది కార్యాలయానికి రాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ఎంఆర్ఐ శ్రీనివాస్‌రావుకు కార్యాలయ బాధ్యతలు అప్పగించానని అన్నారు.

ఓరుగల్లు అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం



దేవరుప్పుల: ప్రచారం చేస్తున్న నాయకులు

దేవరుప్పుల: ఓరుగల్లు అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ అన్నారు. సోమవారం మండలంలోని కామారెడ్డిగూడెంలో ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత.రవి,గ్రామ ఇంచార్జ్ ఈదునూరి నర్సింహారెడ్డి పార్టీ గ్రామ అధ్యక్షుడు గిరియాదవ్, మహేష్, మాజీ సర్పంచ్ బిల్లా అంజమ్మయాదవరెడ్డి, చింత సోమయ్య, కృష్ణ, రవి, యాదగిరి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పూర్వవైభవం చాటుదాం

బీఆర్ఎస్ పూర్వవైభవం చాటేలా విస్తృత ప్రచారం చేపట్టాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు పల్ల సుందర్ రామిరెడ్డి అన్నారు. నీర్మాలలో బీఆర్ఎస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నర్సిరెడ్డి, దయాకర్ పాల్గొన్నారు.

సుధీర్‌కుమార్‌ను గెలిపించాలి

కొడకండ్ల: బీఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని, పార్లమెంట్ ఎన్నికల్లో సుధీర్ కుమార్‌కు అండగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సిందె రామోజీ, మార్కెట్ చైర్మన్ పేరం రాము, ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్యలు కోరారు. మండలకేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

చిల్పూరు: ప్రజా సంక్షేమ పాలన అందాలంటే బీఆర్ఎస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని పార్టీ మండల కోఆర్డినేటర్ జనగామ యాదగిరి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ప్రచారం నిర్వహించిన అనంతరం వెన్నం మాధవరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.

నష్టపరిహారం ఇప్పించండి..



పిడుగుపాటుకు మృతిచెందిన గేదె వద్ద రైతు

దేవరుప్పుల : ఈదురుగాలులు, అకాల వర్షంతో నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని మండలంలోని పలు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షంతో నీర్మాలకు చెందిన బండ రవీందర్‌రెడ్డి, కొత్త రామిరెడ్డి మల్బరీ షెడ్లు పైకప్పులు, కాడబోయిన గణేష్ డెయిరీ షెడ్లు, సొప్పరి పరుశరాములు, మెట్టు బాపిరెడ్డి, చిప్పరాళ్ల బండతండాలో భూక్య దేవనాయక్ ఇల్లు పైకప్పులు గాలికి ధ్వంసమై తీవ్రంగా నష్టం వాటిల్లింది. అలాగే ఆయా గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు విరిగి కరెంట్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దేవరుప్పులలో గోలి కృష్ణారెడ్డికి చెందిన పాడిగేదె పిడుగుపాటుకు మృతిచెందింది. సింగరాజుపల్లిలో ఇప్ప వీరారెడ్డికి చెందిన 12ఎకరాలు, రాపాక సిద్దయ్యకు చెందిన 5ఎకరాలు, వంగాల దివాకర్‌రెడ్డికి చెందిన 4ఎకరాలు, రామరాజుపల్లి అర్రోజు కృష్ణమూర్తికి చెందిన 6ఎకరాల మామిడి తోటలు నేలపాలయ్యాయి. ధ్వంసమైన పంటలను అధికారులు పరిశీలించి బాధిత రైతులకు ప్రభుత్వ పరంగా నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేయాలని కోరుతున్నారు.

రైతులను ఆదుకోవాలి

పాలకుర్తి: గాలివాన బీభత్సానికి నష్టపోయిన రైతులు, ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మండలంలోని విస్నూరులో మూడు గొర్రెలు మృతి చెందిన బాధిత కుటుంబాన్ని, మంచుప్పుల గ్రామంలో మామిడి కాయలు రాలిన రైతులను, ఇంటి పైకప్పులు ఎగిరిపోయిన గృహ వాసులను కలిసి పరామర్శించారు.

సంక్షిప్త సమాచారం

తీన్మార్ మల్లన్నను కలిసిన నాగపురి

జనగామ: వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మల్లన్నతో చర్చించినట్లు కిరణ్ కుమార్ తెలిపారు. భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

కొడకండ్ల: మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకుడు దూలం సతీష్‌గౌడ్ హైదరాబాద్‌లో మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిశారు.

బీఓబీ మినీ బ్రాంచ్ ప్రారంభం

జఫర్‌గఢ్: మండలం కేంద్రమైన జఫర్‌గఢ్‌లో బ్యాంక్ ఆఫ్ బరోడా సౌజన్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన మినీ బ్రాంచ్ సేవలను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

వర్ధమాన రచయిత సోమయ్య ప్రతిభ

దేవరుప్పుల: తెలుగునాడు సంవత్సరం పురస్కరించుకొని విమల సాహితి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది కవితల పోటీల్లో మండల కేంద్రానికి చెందిన వర్ధమాన రచయిత అంకాల సోమయ్య ప్రతిభ చాటారు. ఇటీవల ఆ సంస్థ ఆధ్వర్యంలో తలపెట్టిన పోటీల్లో వృద్ధుల చివరిమజిలీపై రాసిన 'పండుటాకులు' అనే కవితను ప్రముఖ సాహితీవేతలు, ఆచార్య కొలకలూరి ఇనాక్, విహారీల పర్యవేక్షణలో పరిశీలించి రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి కైవసం చేసుకున్నరు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ మాలాంటి కొత్తతరహా రచయితలకు సంస్థలో చోటు దొరకడంపై సంతృప్తి వ్యక్తం చేశారు.

వాహన యజమానికి జైలు శిక్ష

నర్మెట: మైనర్ బాలుడికి బండి ఇచ్చినందుకు వాహన యజమానికి జనగామ కోర్టు శిక్ష విధించిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాలు.. ఈ నెల 2న వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో రఘునాథపల్లి మేకలగట్టుకు చెందిన 15 ఏళ్ల మైనర్ బాలుడు బైక్ నడుపుతూ పట్టుబడటంతో బైక్ యజమాని ధరావత్ ప్రవీణ్‌పై కేసు నమోదుచేసి సోమవారం కోర్టులో హాజరుపరిచారు. కాగా, విచారించిన సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వెంకటరాం నర్సయ్య బైక్ యజమాని ప్రవీణ్‌కు రెండు రోజుల జైలు శిక్ష తోపాటుగా రూ. వెయ్యి జరిమానా విధించినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. నర్మెట పీఎస్ కోర్టు కానిస్టేబుల్ వెంకటేష్ పాల్గొన్నారు.

ఎంపిక

చిల్పూరు: కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా మండలంలోని ఫత్తేపూర్ గ్రామానికి చెందిన బానోత్ మధన్‌నాయక్ ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం టీపీసీసీ కార్యదర్శి సింగపురం ఇందిర, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

కొడకండ్ల: ఈదురు గాలులతో కూడిన అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సిందె రామోజీ కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

రాష్ట్ర చైర్మన్‌ను కలిసిన దివ్యాంగులు

బచ్చన్నపేట: రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యను జిల్లా తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సమితి నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలబొకే అందజేసి శాలువాతో సన్మానించారు. ఆంజనేయులు, కిషన్, రమేష్ ఉన్నారు.

స్వచ్ఛమైన తాగునీటిని అందించాలి

కొడకండ్ల: స్వచ్ఛమైన తాగునీటిని అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని హనుమాండ్ల ట్రస్ట్ చైర్‌పర్సన్, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. సోమవారం హక్యతండా శివారులో శంకర్‌నాయక్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు.

స్కూల్ బ్యాగ్‌ల అందజేత

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని నవభారతి మండల సమాఖ్య సైబర్ హబ్ సెంటర్‌లో జనగామ సెర్ప్–డీఆర్డీఏ ఏపీఎం ఎస్.కృష్ణవేణి కూతురు మౌన పుట్టినరోజు పురస్కరించుకొని సోమవారం మానసిక దివ్యాంగులకు స్కూల్ బ్యాగులు, పండ్లు అందజేశారు. ముందుగా దివ్యాంగుల సమక్షంలో కేక్ కట్ చేశారు.

బియ్యం..

జనగామ రూరల్: పట్టణానికి చెందిన కల్లెపు రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ ఆదేశాల మేరకు ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అభిగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం బాధిత కుటుంబానికి 25 కేజీ బియ్యం అందజేశారు.

బీజేపీని ఓడించాలి

జనగామ రూరల్: బీజేపీని ఓడించి భువనగిరిపై ఎర్రజెండ ఎగురవేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పెద్దపహాడ్, గోపిరాజుపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీపీఎం అభ్యర్థి జాహంగీర్‌ను గెలిపించాలని కోరారు.

చేయూత

దేవరుప్పుల: నీర్మాలకు చెందిన మేడ వెంకటేష్ విధివక్రీకరించి గుండెపోటుతో దుర్మణం పొందింది విదితమే. కాగా, సోమవారం వెంకటేష్ సంతాప సభలో ఎంపీటీసీల బృందం బాధితురాలు స్థానిక ఎంపీటీసీ మేడ కళ్యాణి కుమార్తెకు సుకన్య సమృద్ధి యోజన పథకం కింద బాసటగా నిలిచేలా రూ. 60వేల డిపాజిట్ పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.